క్లుప్తంగా

ఎమ్మెల్యే పెద్దారెడ్డికి సన్మానం


ఎమ్మెల్యే పెద్దారెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

తాడిపత్రిటౌన్: స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని పెద్దవడుగూరు మండల నాయకులు సన్మానించారు. ఎమ్మెల్యేగా పెద్దారెడ్డి మండలానికి సాగు నీరు అందించడమే కాక అభివృద్ధికి పాటు పడ్డారన్నారు. మండలంలోని ఇప్పటి వరకు ఎలాంటి గొడవలకు అస్కారం లేకుండా ప్రశాంతంగా ఉంచారన్నారు. జెడ్పీటీసీ భాస్కర్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పాశం రంగస్వామి యాదవ్, జిల్లా కార్యదర్శి శేషానందరెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, నాగరాజు, ఎంపీటీసీ శ్రీరాములు, నాయకులు ప్రకాష్‌రెడ్డి, విశ్వనాథరెడ్డి, శ్రీరాములు, నారాయణరెడ్డి, శివప్రసాద్‌రెడ్డి, జ్ఞానేశ్వర్, కేవీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్బీకేల్లో పంట నష్ట పరిహారం జాబితా ప్రదర్శన

యాడికి: మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించం నేపథ్యంలో ఆయా గ్రామాల్లోని ఆర్బీకేల్లోని నోటీసు బోర్డులో పంట నష్టం జాబితా ప్రదర్శించినట్లు ఏఓ మహబూబ్ బాషా తెలిపారు. మండలవ్యాప్తంగా 5512 మంది రైతులకు సంబంధించి 4810 హెక్టార్లలో పంట నష్టం జరిగినట్లు గుర్తించి రూ.6.45 కోట్లు పరిహారం కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామన్నారు. గురువారం మండలంలోని నగరూరు గ్రామంలోని ఆర్బీకేలో గ్రామ సర్పంచు రుక్మాందర రెడ్డితో కలిసి ఏఓ పంట నష్టం పరిహారం జాబితాను పరిశీలించారు. కార్యక్రమంలో గ్రామ రైతులు, పాల్గొన్నారు.

వైద్య ఖర్చులకు ఎమ్మెల్యే ఆర్థికసాయం


చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్

గుంతకల్లు రూరల్: దోసలుడకి గ్రామానికి చెందిన దళిత శ్రీనివాసులు అనే వ్యక్తి అనారోగ్యంతో బాధ పడుతున్నాడు. వైద్య ఖర్చుల నిమిత్తం గురువారం అతడికి ఎమ్మెల్యే వైవీఆర్ రూ.20 వేలు చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలియజేశారు.

సంక్షేమానికి మరోసారి పట్టం కడదాం


గన్నెవారిపల్లి కాలనీలో పర్యటిస్తున్న కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి

తాడిపత్రిటౌన్: మరోసారి సంక్షేమానికి పట్టం కడదాం అని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు, యువనేత కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి అన్నారు. మండలంలోని గన్నెవారిపల్లి కాలనీలో గురువారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి సంక్షేమపథకాల అమలు తీరుపై కాలనీ వాసులను అడిగి తెలుసుకున్నారు. మరోసారి వైఎస్సార్‌సీపీని గెలిపించుకొని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకుందాం అని పిలుపునిచ్చారు. సంక్షేమ పథకాలు రావాలంటే జగనన్నే రావాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ టౌన్ యూత్ ప్రెసిడెంట్ ప్రదీప్‌రెడ్డి, ఎంపీటీసీ రవి, నాయకులు చింబిలి బాబ్జీ, డీలర్ ప్రభాకర్‌రెడ్డి , సతీష్‌కుమార్, కుళ్లాయప్ప పాల్గొన్నారు.

వలంటీర్‌కు ఆర్థికసాయం

పుట్లూరు: రోడ్డు ప్రమాదంలో గాయపడిన చెర్లోపల్లి వలంటీర్ రాజేశ్వరికి ఎంపీపీ భూమిరెడ్డి రాఘవరెడ్డి ఆర్థికసాయం అందించారు. రాజేశ్వరి ఆస్పత్రిలో చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటోంది. గురువారం వలంటీర్‌ను పరామర్శించిన ఎంపీపీ ఆమెకు రూ.20 వేలు ఆర్థికసాయం అందించారు. వైఎస్సార్‌సీపీ నేత మూలి వెంకటరామిరెడ్డి ఉన్నారు.

'గేట్స్' కాలేజీ యాజమాన్యానికి సత్కారం


గేట్స్ యాజమాన్యాన్ని సత్కరిస్తున్న దృశ్యం

గుత్తి: పట్టణ శివారులోని గేట్స్ ఇంజనీరింగ్ కాలేజీకి ఎన్‌బీఏ(నేషనల్ బోర్డు ఆఫ్ అక్రిడేషన్) హోదా దక్కిన సందర్భంగా గురువారం వైఎస్సార్ సీపీ సీనియర్ నేత సుబ్బారెడ్డి మిత్ర బృందం కళాశాల యాజమాన్యాన్ని సత్కరించారు. కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా గేట్స్ ఎండీ రఘునాథ్‌రెడ్డి, కరస్పాండెంట్ వీకే పద్మావతమ్మ, డైరెక్టర్ వీకే వాణి , ప్రిన్సిపాల్ సురయనుఅభినందించారు.

జగనన్నతోనే పేదరిక నిర్మూలన

సాక్షి నెట్‌వర్క్: జగనన్నతోనే పేదరిక నిర్మూలన సాధ్యమని ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పేర్కొన్నారు. గురువారం తాడిపత్రి, శింగనమల, గుంతకల్లు నియోజకవర్గాల్లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామ సచివాలయాల్లో సంక్షేమ బోర్డులను ఆవిష్కరించారు. గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండాలను ఎగురవేసి ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు అందిన లబ్ధిని వివరించారు.


శింగనమల మండలం వెస్ట్ నరసాపురంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం


తాడిపత్రి పోరాటకాలనీలో మాట్లాడుతున్న జిల్లా ఉపాధ్యక్షుడు బాబయ్య


యాడికి మండలం కోనుప్పలపాడులో సంక్షేమ బోర్డు ఆవిష్కరిస్తున్న నాయకులు


గుత్తి మండలం కరిడికొండలో సంక్షేమ బోర్డు ఆవిష్కరిస్తున్న ఎంపీపీ విశాలాక్షి


పుట్లూరు మండలం కోమటికుంట్లలో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న సర్పంచ్ సాయి భారతి


పెద్దవడుగూరు మండలం దిమ్మగుడిలో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు, అధికారులు


గుంతకల్లు మండలం వైటీ చెరువులో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న దృశ్యం


పెద్దపప్పూరు మండలం పసులూరులో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు


పామిడిలో మా నమ్మకం నువ్వే జగన్ బ్రోచర్లను విడుదల చేస్తున్న దృశ్యం


యల్లనూరులో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేస్తున్న జెడ్పీటీసీ భోగతి ప్రతాప్‌రెడ్డి


గుంతకల్లులోని 26 వార్డు సచివాలయంలో సంక్షేమ బోర్డు ఆవిష్కరిస్తున్న చైర్‌పర్సన్ భవాని

కష్టపడి చదివితే లక్ష్యాన్ని సాధించడం సులభం

- ఎంపీ రంగయ్య, ఎమ్మెల్యే వైవీఆర్

గుంతకల్లుటౌన్: 'ఓడిపోయేవాడు ఒక్కసారే ప్రయత్నిస్తాడు. కానీ గెలిచేవాడు కృషి చేస్తూనే ఉంటాడు. తలరాతను మార్చేది చదువే అని, అందుకే విద్యార్థులు నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఎంచుకుని కష్టపడి కసితో చదివితే గమ్యాన్ని చేరుకోవడం చాలా సులభం' అని అనంతపురం ఎంపీ రంగయ్య పేర్కొన్నారు. గురువారం ఎస్‌కేపీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్‌డే వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా ఎంపీతోపాటు ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి హాజరయ్యారు. ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్నుద్దేశించి ఎంపీ మాట్లాడుతూ దేశభవిష్యత్తు విద్యార్థుల పైనే ఆధారపడి ఉందన్నారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నతశిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ విద్యాభివృద్ధికి సీఎం వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చిందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడమే కాకుండా వారిలో నైపుణ్యాన్ని పెంపొందించి అన్నిరంగాల్లో రాణించేలా తీర్చిదిద్దుతోందని చెప్పారు. కళాశాల ఆవరణలో ఎంపీ,ఎమ్మెల్యేలు మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. మున్సిపల్ మాజీ చైర్మన్ జింకల రామాంజినేయులు, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ గాదిలింగేశ్వరబాబు, రామాలయ ట్రస్ట్ బోర్డు సభ్యుడు మల్లికార్జున శాస్త్రి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఎంపీ రంగయ్య, చిత్రంలో ఎమ్మెల్యే వైవీఆర్

జగనన్న పాలన దేశానికే ఆదర్శం

పుట్లూరు: ఎన్నికల హామీలన్ని అమలు చేయడంతో పాటు నవరత్నాల పథకాలతో పేదలకు అండగా నిలిచన జగనన్న పాలన దేశానికే ఆదర్శమని ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి అన్నారు. గురువారం కడవకల్లు, సంజీవపురం గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ప్రభుత్వ పథకాలు రావాలంటే స్థానిక నాయకుల సిఫార్సులు తప్పనిసరిగా ఉండేవన్నారు. జగనన్న ప్రభుత్వంలో సిఫార్సులకు తావులేకుండా అర్హతే ప్రమాణికంగా అందరికీ సంక్షేమ పథకాలు అందుతునాయన్నారు. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి రాష్ట్రంలో నవశకానికి నాంది పలికారన్నారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం ఆలోచించే జగనన్న ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజల గుండెల్లో నిలిచారన్నారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించడంతో పాటు ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎంపీపీ భూమిరెడ్డి రాఘవరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు మూలి వెంకటరామిరెడ్డి, కంచెం శ్రీనివాసులరెడ్డి, నాగముని, వెంకటరామిరెడ్డి, నాగేశ్వరరెడ్డి, బయన్న, పెద్దోడు తదితరులు పాల్గొన్నారు.


కడవకల్లులో పర్యటిస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి

గ్రంథాలయ భవనం పూర్తికి సహకరిస్తాం

గుంతకల్లు: గ్రంథాలయ భవనం నిర్మాణం పూర్తి చేయడానకి సహకరిస్తామని ఎంపీ తలారి రంగయ్య పేర్కొన్నారు. గురువారం ఆయన గ్రంథాలయాన్ని అకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ప్రథమ శ్రేణి గ్రంథాలయాధికారి సీ.కమ్మన్న ఎంపీ తలారి రంగయ్యతోపాటు వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.గాదిలింగేశ్వరబాబును శాలువాతో పూలమాలతో సన్మానించారు. అనంతరం గ్రంథాలయంలో నెలకొన్న సమస్యలపై ఎంపీ అరా తీశారు. గ్రంథాలయాన్ని అద్దె భవనంలోనే కొనసాగిస్తున్నట్లు గ్రంథాలయాధికారి తెలిపారు. గ్రంథాయ భవనం పనులు సగంలోనే నిలిచిపోయినట్లు ఎంపీ దృష్టికి తీసుకొచ్చారు. తన నిధులతో భవనం నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తెస్తానాని ఎంపీ భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్ యూ.ప్రభాకర్, ఎం.భాస్కర్, వార్డు ఇంచార్జ్ సంపత్, సహాయ గ్రంథాలయాధికారి ఎం.హేమలత, రికార్డు అసిస్టెంట్ రాము తదితరులు పాల్గొన్నారు.


ఎంపీ రంగయ్యని సన్మానిస్తున్న దృశ్యం

రైల్వే సహకార సొసైటీ కార్యాలయంలో...

స్థానిక డీఆర్‌ఎం కార్యాలయంలోని రైల్వే సహకార సొసైటీ కార్యాలయాన్ని ఎంపీ తలారి రంగయ్య సందర్శించారు. ఈ సందర్భంగా సొసైటీ డైరెక్టర్లు డీ.రమేష్, వై.సుధాకర్ ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీ సొసైటీ ద్వారా రైల్వే ఉద్యోగులకు అందుతున్న ఋణాలు, తదితర వాటిపై అడిగి తెలుసుకున్నారు.

పాడి గేదెకు శస్త్ర చికిత్స

శింగనమల: స్థానిక ప్రాంతీయ పశువైద్యశాలలో గురువారం పాడిగేదెకు శస్త్ర చికిత్స చేశారు. వివరాలు..ఆత్మకూరు మండలం మదిగుబ్బకు చెందిన అల్లాబకాష్ పాడిగేదె నెల రోజుల నుంచి నడవలేని స్థితిలో ఉంది. వైఎస్సార్ సంచార పశు వైద్య వాహనం ద్వారా శింగనమలకు తీసుకొచ్చారు. గురువారం గేదెకు ఏడీ డాక్టర్. పద్మనాభం ఆధ్వర్యంలో శస్త్ర చికిత్స చేశారు. శస్త్ర చికిత్స అనంతరం గేదె నడవడంతో రైతు సంతోషం వ్యక్తం చేశాడు. అనంతరం గేదెను వాహనంలో రైతు స్వగ్రామానికి తరలించారు.

న్యూట్రిషన్ కిట్ల పంపిణీ

పుట్లూరు: ప్రధానమంత్రి టీబీ ముక్త్‌భారత్ అభియాన్ కింద టీబీ బాధితులకు గురువారం న్యూట్రిషన్ కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సీనియర్ టిబి సూపర్‌వైజర్ సునీల్ మండలంలోని 19 మందికి అయిల్, కంది బేడలు, విత్తనాలతో కూడిన ప్యాకెట్లను అందజేశారు.

వాహనాల తనిఖీ

పెద్దపప్పూరు: ముచ్చుకోట వద్ద హైవేపై గురువారం ఎస్ఐ శరత్‌చంద్ర ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు. గంజాయి, మద్యం, సారా అక్రమ రవాణా అరికట్టేందుకు వాహనాల తనిఖీ చేపట్టినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

ఏబీవీపీ మహాసభల పోస్టర్లు విడుదల

గుత్తి: పట్టణంలోని శ్రీ సాయి జూనియర్ కాలేజీలో గురువారం ఏబీవీపీ జాతీయ మహాసభల పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నియోజకవర్గ బాగ్ కన్వీనర్ శివరాజ్ మాట్లాడుతూ డిసెంబర్ 7 నుంచి 10 వరకు ఢిల్లీలో ఏబీవీపీ జాతీయ మహాసభలు జరుగనున్నాయన్నారు. నాయకులు జాఫర్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

బుగ్గ రామలింగేశ్వరునికి లక్ష బిల్వార్చన

తాడిపత్రి అర్బన్: కార్తీక మాసాన్ని పురస్కరించుకుని పట్టణంలోని ప్రాచీన బుగ్గ రామలింగేశ్వరస్వామి ఆలయంలో గురువారం బుగ్గ రామలింగేశ్వరస్వామికి లక్ష బిల్వార్చన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు చంద్రశేఖరశర్మ ఆధ్వర్యంలో మహారుద్రాభిషేకం, కలశ స్థాపన, గణపతి పూజ, సుబ్రహ్మణ్యస్వామి పూజ, నాగదేవతల పూజ, సకల దేవతల పూజలు చేపట్టారు. ముందుగా స్వామి వారికి అర్చన చేసే బిల్వ పత్రాలను సంప్రదాయబద్ధంగా ఊరేగింపుగా ఆలయంలోకి తీసుకొచ్చిన ధర్మకర్తలమండలి సభ్యులు అర్చకులకు అందజేశారు. బిల్వ పత్రాలకు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం బుగ్గరామలింగేశ్వరునికి లక్ష బిల్వార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమం ఉదయం 9.40 గంటల నుంచి 12 గంటల వరకు కొనసాగింది. అనంతరం భక్తులకు స్వామి వారి దర్శన భాగ్యం కల్పించారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సతీమణి కేతిరెడ్డి రమాదేవి, జెడ్పీటీసీ రమణమ్మలు స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసి సత్కరించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు.


పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పెద్దారెడ్డి సతీమణి కేతిరెడ్డి రమాదేవి

కల్లూరులో పోలీస్ చెక్ పోస్టు ఏర్పాటు

గార్లదిన్నె: కల్లూరులో 44వ జాతీయ రహదారిపై పోలీస్ చెక్ పోస్టు ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ సాగర్ గురువారం తెలిపారు. గ్రామంలో దొంగతనాలు, చైన్ స్నాచింగ్, ఇసుక అక్రమ రవాణా తదితర వాటిని అరికట్టేందుకు చెక్ పోస్టు ఏర్పాటు చేశామన్నారు.

ఒకరికి తీవ్ర గాయాలు

గుత్తి: పట్టణంలోని తాడిపత్రి రోడ్డుపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలయ్యాయి. వివరాలు.. తాడిపత్రికి చెందిన రామన్న బైక్‌పై వెళ్తూ కిందపడ్డాడు. తీవ్రంగా గాయపడిన అతడిని స్థానికులు స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

మట్కాబీటర్ల అరెస్ట్

పెద్దవడుగూరు: మండల కేంద్రంలో మట్కా రాస్తున్న ముగ్గురు బీటర్లను గురువారం అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. నిందితుల నుంచి రూ.12,520 నగదు, మట్కా చీటీలు స్వా.దీనం చేసుకున్నామన్నారు.

ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

గుత్తి: కళ్యాణదుర్గంలో డిసెంబర్ 5,6 వ తేదీల్లో జరుగనున్న ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు రమేష్ కోరారు. పట్టణంలోని ఓ ప్రైవేట్ కాలేజీలో గురువారం జిల్లా మహాసభలకు సంబంధించిన పోస్టర్లు, కరపత్రాలు విడుదల చేశారు. నాయకులు కృష్ణ, రాజు, చరణ్, రాజేశ్, షాషావలి, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

వరిగడ్డి దగ్ధం

గుంతకల్లు రూరల్: ట్రాక్టర్‌లో వరగడ్డిని తీసుకొని వెళ్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలకు తగిలి దగ్ధమైంది. వివరాలున.. కర్నూలు జిల్లా తుగ్గలి మండలం, అమీనాబాద్ గ్రామానికి చెందిన రామదొడ్డయ్య అనే రైతు వైటీ చెరువు గ్రామానికి చెందిన పెద్దన్న అనే రైతు దగ్గర వరిగడ్డిని రూ.25 వేలకు కొనుగోలు చేశాడు. గురువారం మధ్యాహ్నం 850 కట్టల వరిగడ్డిని ట్రాక్టర్‌లో తీసుకెళ్తుండగా వైటీ చెరువు గ్రామంలోనే విద్యుత్ తీగలు తగిలి మంటలు వ్యాపించాయి.

పంచాయతీల అభివృద్ధే లక్ష్యంగా పని చేయాలి

గుంతకల్లు రూరల్: గ్రామ పంచాయతీల అభివృద్ధే లక్ష్యంగా అధికారులు కృషి చేయాలని ఎంపీపీ బీవీ మాధవి, ఎంపీడీఓ వెంకటరమణప్ప సూచించారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీపీతోపాటు, జెడ్పీటీసీ కదిరప్ప మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి అభివృద్ధి పథంలో నడిపించాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని తెలియజేశారు. అనంతరం వివిధ శాఖల అధికారులు ఆయా శాఖల ప్రగతిని చదివి వినిపించారు. గుంతకల్లు మండలాన్ని ప్రభుత్వం కరువు ప్రాంతంగా ప్రకటించిన నేపథ్యంలో 13,988 మంది రైతులు 13,891 హెక్టార్లలో సాగు చేసిన వివిధ రకాల పంటలకు పరిహారం అందనుందని ఏఓ స్వాతి తెలిపారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లోనూ ఇంటింటికీ కుళాయి పనులు శరవేగంగా సాగుతున్నాయని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అశ్విని తెలిపారు. మండలంలోని 39 గ్రామాలకు కలిపి రూ. 33 కోట్లు మంజూరైందన్నారు. మండలంలో మరో రూ.1.10 కోట్లతో వివిధ గ్రామాల్లోపైప్‌లైన్ వర్కులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొలకలపెంట, మొలకలపెంట తండా గ్రామాల్లో ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. ఉపాధిహామీ కింద ఈ ఏడాది ఇప్పటివరకూ రూ.9.17 కోట్లను కూలీ రూపంలో పంపిణీ చేశామని, మరో రూ.2 కోట్లు మెటీరియల్ రూపంలో అందించామని ఏపీఓ కృష్ణమూర్తి తెలిపారు.


మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

'నాడు-నేడు' పనుల్లో నాణ్యత పాటించండి

గుత్తి రూరల్: అంగన్‌వాడీ కేంద్రాల్లో చేపట్టే నాడు-నేడు పనులలో నాణ్యత పాటించాలని ఎంపీపీ గాండ్లపాటి విశాలాక్షి సూచించారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో సీడీపీఓ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లతో ఎంపీపీ సమావేశమయ్యారు. నాడు-నేడు పనులలో భాగంగా గుత్తి ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో తాగునీటి కోసం రూ.36 లక్షలు, మరుగుదొడ్లకు రూ.35 లక్షలు, విద్యుత్ పనులకు రూ.8.64 లక్షలు, రంగుల కోసం రూ.16.45 లక్షలు ప్రభుత్వం కేటాయించిందని సీడీపీఓ ఢిల్లేశ్వరి తెలిపారు. నాడు-నేడు పనులను నిత్యం పర్యవేక్షించాలని సూపర్‌వైజర్లను ఎంపీపీ ఆదేశించారు.

గ్రామాల్లో 'వికసిత్ భారత్ సంకల్పయాత్ర'

గార్లదిన్నె: బూదేడు, కృష్ణాపురంలో గురువారం అధికారులు వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఇన్‌చార్జ్ ఎంపీడీఓ వెంకటలక్ష్మి కేంద్ర పథకాలను తెలియజేశారు. బూదేడు సర్పంచు శివాంజనేయులు, అధికారులు పాల్గొన్నారు.

పామిడి: పాళ్యంతండా, కత్రిమలలో గురువారం పీఎం వికసిత భారత్ సంకల్పయాత్ర సభలు నిర్వహించారు. సర్పంచ్‌లు వెంకటేష్‌నాయక్, పెమ్మక చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీడీఓ డీ ప్రభాకర్‌నాయక్, ఈఓఆర్డీ బీవీ శశికళ కేంద్రం అందిస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు.

'ఆడుదాం ఆంధ్రా'లో సత్తా చాటండి


మాట్లాడుతున్న రాజశేఖర్‌రెడ్డి

గుంతకల్లుటౌన్: ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీల్లో క్రీడాకారులు పాల్గొని తమ క్రీడానైపుణ్యాన్ని ప్రదర్శించాలని వైఎస్సార్‌సీపీ ఐటి విభాగం జిల్లా అధ్యక్షుడు రాజశేఖరరెడ్డి తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆడుదాం ఆంధ్రాలో పాల్గొనదలచిన యువతీ, యువకులు సచివాలయాలు, ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని చెప్పారు. క్రీడాకారుల సత్తాను చాటేందుకు జగనన్న ప్రభుత్వం మంచి వేదికను కల్పించడంతో పాటు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించనుందని ఆయన పేర్కొన్నారు. ఐటీ విభాగం సభ్యులు జ్ఞానేశ్వర్‌రెడ్డి, పృథ్వీరాజ్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

చేపల పెంపకంతో ఆర్థికాభివృద్ధి సాధించాలి


శింగనమల చెరువులోకి చేప పిల్లలను వదులుతున్న అధికారులు

శింగనమల: శింగనమల చెరువులో చేపల పెంపకంతో మత్స్యకారులు ఆర్థికాభివృద్ధి చెందాలని మత్స్యశాఖ డెవలప్‌మెంట్ అధికారి పక్కీరప్ప, ఎంపీడీఓ నిర్మలాకుమారి అన్నారు. గురువారం శింగనమల చెరువులో పీఎంఎంఎస్‌వై పథకం కింద 40 శాతం సబ్సిడీతో 2.77 లక్షల చేప పిల్లలను వదిలారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మత్స్యకారులకు ప్రభుత్వం అన్ని రకాలుగా చేయూతనిస్తోందన్నారు. చేప పిల్లలను పెంచుకొని ఆర్థికాభివృద్ధి చెందాలన్నారు. శింగనమల సచివాలయ మత్స్య సహాయకుడు సుధాకర్, మత్స్య సహకార సంఘం కార్యదర్శి బెస్త పాపారాయుడు, మత్స్యకారులు పాల్గొన్నారు.

గన్నెవారిపల్లి కాలనీకి శాశ్వత నీటి పరిష్కారం


నీటి సంపును పరిశీలిస్తున్న కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

తాడిపత్రిటౌన్: పట్టణంలోని గన్నెవారిపల్లి కాలనీలో నీటి సమస్యకు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి శాశ్వత పరిష్కారం చూపుతున్నారని ఎమ్మెల్యే తనయుడు, యువనేత కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. మండలంలోని గన్నెవారిపల్లి కాలనీలోని ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయ ఆవరణలో నిర్మాణంలో ఉన్న 20 లక్షల లీటర్ల సామర్థ్యం ఉన్న నీటి సంపును ఆయన గురువారం పరిశీలించారు. దాదాపు రూ.21 లక్షల వ్యయంతో నీటి సంపు నిర్మాణం జరుగుతున్నట్లు హర్షవర్ధన్‌రెడ్డి తెలిపారు. నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు ఆయన సూచించారు. వచ్చే వేసవికి గన్నెవారిపల్లి కాలనీలో నీటి సమస్య లేకుండా చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ సిబ్బంది, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

తాడిపత్రి అర్బన్: బంకమడి వీధిలోని పెద్దమ్మతల్లి ఆలయ వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించారు. భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు అన్నదానం నిర్వహించారు.

ఎస్సీ కాలనీల్లో సమస్యలు పరిష్కరిస్తాం

యల్లనూరు: ఎస్సీ కాలనీల్లో సమస్యలు పరిష్కరిస్తామని సీఐ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో సివిల్ రైట్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ కాలనీలో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామన్నారు. కాలనీలోని రామాలయం వద్ద పైప్‌లైన్ ధ్వంసమైందని, బాగు చేయాలని కాలనీవాసులు కోరారు. సర్పంచు ఓబులమ్మ, ఎంపీటీసీ తిమోతి, డీటీ శ్వేత, సీనియర్ అసిస్టెంటు వాసుదేవరావు, వీఆర్వోలు మహతి, వినోద్‌కుమార్ పాల్గొన్నారు.